

# పాతివ్రత్యములందు...

"నాకు సలహా లివ్వడం అంటే చెడ్డచిరాకు. కానీ నీ విషయంలో నాకొక అమూల్యమైన సలహా తడుతోంది" అన్నాడు కైలాసరావు తన కొలీగైన శ్యామలరావుతో.

కైలాసరావు ప్లీడరీవృత్తిలో సలహాలివ్వడంతప్ప మరోపని చెయ్యడం తక్కువే కాని, 'నాకు సలహా లివ్వడం ఇష్టంలేదు' అంటూనే అందరికీ తన అమూల్యమైనసలహాలను ప్రసాదిస్తూ వుంటాడు. ఆవాళ ప్రొద్దున్నే లేచి, కాలకృత్యాలు తీర్చుకుని ఆఫీసు గదిలోకి వచ్చేటప్పటికి, ఎదురుగుండా ఖిన్నవదనంతో దిగాలుపడి కూచునివున్న శ్యామలరావు కన్పించాడు. పలకరించి 'ఏమిటి విశేషాలు?' అని అడిగ్గా, శ్యామలరావు 'తనను ఇంటికి వెంటనే రమ్మని వుత్తరం వచ్చింది' అని చెప్పాడు. కైలాసరావు సిగరెట్టుపెట్టె తెరచి, ఒక సిగరెట్టు నోట్లో పెట్టి, వెలిగించి, గట్టిగా పొగపీల్చి, మెల్లిగా పొగ వదుల్తూ "ఏమిటి?' అన్నాడు; అని పై మాటలన్నాడు.

శ్యామలరావు, కైలాసరావు మేనల్లుడు. శ్యామలరావుని ఒకవిధవ, చాలా కష్టపడి [illegible] పెంచింది. ఆమెకయిష్టమైతేగాని ఆమె అన్నీ ఆమె. ఆడదంతరం శ్యామలరావుకు వుత్తరం రాయగలదు. ఎందుకంటే [illegible] రాలు ఆమెవి. అందుకని ఆవిడంటే కోడలికి అంతేను. శ్యామలరావు ఆవిడదగ్గర కేమీ అనలేడు. ఆవిడది పల్లెటూరు. కాలేజి చదువుకని శ్యామలరావుని పట్నం పంపిం





చింది. పట్నంలో తన మేనమామ కైలాసరావు ప్లీడరీ ప్రాక్టీసు చేస్తూవున్నా, అతనింట్లో వుండక హాస్టల్లో వుండి చదువుకొంటాడు శ్యామలరావు. కానీ అన్ని విషయాలలోనూ మేనమామను సంప్రదిస్తూ వుండేవాడు.

తన క్లాసులోనే చదువుతున్న కమల అనే అమ్మాయిని అతిగాఢంగా ప్రేమించాడు శ్యామలరావు. కమల చాలా అందమైనదే. కాని ఆ అమ్మాయి తలిదండ్రులు, బీదవాళ్లు అవటం మూలాన, కట్న కానుకలు ఇవ్వలేరు. కాబట్టి ఆ సంబంధానికి శ్యామలరావుతల్లి ఒప్పుకోదు. ఇటీవ పల్లెటూళ్లో, పదవేల రూపాయల కట్నానికి ఒప్పుకున్న సంబంధం ఒకటి చూసి, పిల్లని చూసుకోడానికిరమ్మని, శ్యామలరావుకి వుత్తరం వ్రాసింది.

తను ప్రేమించిన కమలను పెళ్ళాడదామంటే, తనను పెంచుకున్నావిడకి కోపంవచ్చి ఆస్తిలో చిల్లిగవ్వయినా ఇవ్వనంటుందేమో అని శ్యామలరావుకు భయం. పోనీ తన ప్రేమను మాతృభయానికి బలిచేసి, తల్లి చెప్పినమ్మాయినే పెళ్లాడదామంటే... ఆఆలోచన వచ్చినప్పుడల్లా అతని ఊహాపథంలో కమల కన్పించి "శ్యామ్ నన్ను న్యాయం చేస్తావా?" అని అడిగినట్లయి అతనిచేత వెయ్యి ఎలక్ట్రిక్ షాకులు తినిపిస్తోంది. ఏం చెయ్యాలో తోచక మేనమామ వకీలు కదా ఏమైనా సలహా చెప్తాడేమోనని కైలాసరావు వద్దకు వచ్చాడు శ్యామలరావు.

కైలాసరావు ప్రాక్టీసు మంచిదే కాని అతనిలో కొన్ని తమాషా గుణాలున్నాయి. ముఖ్యంగా అతను మనస్తత్వ శాస్త్రాన్ని నమ్ముతాడు. అతని సలహాలన్నీ మనస్తత్వాలమీదే ఆధారపడి వుంటాయి. మనుష్యులతత్వాల్ని అర్థంచేసుకుంటే, జీవితం అనే మోటార్ని, ఉపాయాలు అనే సిమెంటురోడ్డుపై సునాయాసంగా డ్రైవ్ చెయ్యొచ్చునంటాడు. అంతే కాక ఏపనైనా సాధించాలంటే అది అంతకుముందే జరిగినట్లుభావించి ప్రయత్నం ప్రారంభించమంటాడు. అవసరమొస్తే ఎలాంటి అబద్ధానైనా ఆడవచ్చునంటాడు. భాగవతంలో చెప్పినట్లు, "వారిజాక్షులందు, వైవాహికములందు, ప్రాణ,మాన, విత్త భంగముల"యందు బొంకటం సబబని అతని నమ్మకం.

తనవిషయంలో అమూల్యమైన సలహాతడుతోందీ అనేటప్పటికి, శ్యామలరావుయొక్క విచారవదనంలో సంతోషం, ఆతృతా కన్పించాయి. శ్యామలరావుది కోలమొహం. ముక్కు పెద్దది. కళ్ళు చిన్నవి. నల్లని జుత్తు నుదురుమీద పడుతూవుంటుంది. తెల్లనిమనిషి, సన్నగా, పొడుగ్గా యిరవై యేళ్ల వయసువాడు. సాధారణంగా పాంటూ, బుష్‌షర్టే వేస్తాడు. అవాళకూడా అలాగే షార్క్ స్కిన్ బుష్‌కోటూ, గేబర్డీన్‌పాంటూ వేసుకువచ్చాడు. అతనికి ఎదురుగుండా కూర్చున్న కైలాసరావు నడివయస్సువాడు. పొట్టిగా, ఎర్రగా వుంటాడు. అతని చిన్న బొజ్జా, బట్టతలా, గుండ్రని మొహం, ఒక్కొక్కటీ పరిశీలిస్తూ ఇంతసేపూ ఏదో ఆలోచిస్తున్న శ్యామలరావు, "అదేమిటో తొందరగా చెప్పు" అన్నాడు. కైలాసరావు సీరియస్‌గా మొహంపెట్టి, ఒకసారి సిగరెట్టు దమ్ము లాగాడు.

"ఒరే శ్యామా నేనొక ముఖ్యమైన విషయం చెబుతా విను. జీవితంలో ఒక గొప్ప రహస్యం ఏమిటో తెలుసా?" అని అడిగాడు కైలాసరావు.

శ్యామలరావు తనకి తెలియదన్నాడు.

కైలాసరావు "అయితే విను. ఏ పనైనా జరగాలంటే, అది ఎప్పటికి జరుగుతుందా అని ఆలోచిస్తూ కూచుంటే, అది ఎప్పటికీ జరుగదు. స్టాలిన్‌వంటి వాడు, తాను ప్రజల్లోంచి వస్తుందని ఆశించిన విప్లవం అనుకున్న సమయానికి రాకపోతే, ఏం చేశాడో తెలుసా? 'చరిత్రని ఒక తోపు తొయ్యాలి' అని తనే ఆ విప్లవాన్ని ఆరంభించేశాడు. అలాగే మనంకూడా జీవిత రథాన్ని అప్పుడప్పుడు ఒక తోపు తోస్తూవుండాలి. అంతే కానీ, దానంతట అదే, గాలికి తిరిగే చక్రం లాగు తిరుగుతుందని ఎదురుచూస్తూ కూచో కూడదు" అన్నాడు.

శ్యామలరావుకి ఈ మాటలు నచ్చాయి కానీ, తనను ఇప్పుడేం చెయ్యమని కైలాసరావు సలహా ఇస్తున్నాడో బోధపడలేదు. "అయితే నన్నేం చెయ్యమంటావ్?" అని అడిగాడు శ్యామలరావు.

ఇంతలో రెండు కప్పులతో కాఫీ తీసుకుని కైలాసరావు భార్య సుందరీదేవి వచ్చి, చెరొక కప్పూ ఇచ్చింది. ఆవిడ వాళ్ళిద్దర్నీ చూసి నవ్వుతూ "మామా అల్లుళ్ళిద్దరూ చాలా దీర్ఘాలోచనలో వున్నారే, ఏమిటీ కథ?" అంది.

శ్యామలరావు "నేను చాలా సీరియస్ ట్రబుల్‌లో వున్నానత్తయ్యా. నువ్వు కూడా నాకు సాయం చెయ్యాలి" అన్నాడు.

సుందరీదేవి నవ్వుతూ "మీ మామయ్య సలహా విన్న తర్వాత, లోపలికివచ్చి నాతో అంతా చెబుదువు కాని. నాకిప్పుడు పనుంది" అంటూ లోపలికి వెళ్ళిపోయింది.

కైలాసరావు ఒక గుక్క కాఫీ త్రాగి—"ఒరేయ్ నువ్వు మీ అమ్మని బ్రతిమాలీ, కాళ్ళు పట్టుకునీ, కమలని పెళ్లి చేసుకుందామని ప్రయత్నిస్తే ఆవిడ ఎప్పటికీ ఒప్పుకోదు మీ జమీందారీ ఫాయాకి రెవెన్యూ గుమాస్తా కూతురు తగదంటుంది. ఇలాంటి విషయాల్లో మనం చెయ్యదల్చుకున్న పని, అది అప్పుడే జరిగి పోయినట్లు ప్రవర్తించడం మంచిది" అన్నాడు తన అమూల్యమయిన సలహాను బయట పెట్టుతు.

శ్యామలరావుకి ఈ సలహా నచ్చడమే కాకుండా, వెంటనే మెరుపులాంటి అయిడియా తట్టింది. మంచి ఉత్సాహంతో శ్యామలరావు "అయితే కమల్ని మ్యారేజి చేసుకున్నానని వైరొకటి అమ్మకి పంపనా" అన్నాడు.

కైలాసరావు "అలా పంపిస్తే వెంటనే తిరుగు టపాలో నీకూ ఆ పిల్లకీ సంబంధంలేదని

# వారిజాక్షులందు

జవాబు రావచ్చు," అన్నాడు శ్యామలరావు వైపు చూస్తూ.

శ్యామలరావు అది విని నీరు కారిపోయాడు. అయితే ఏం చెయ్యమంటావ్ అన్నట్లు కైలాసరావు వైపు చూశాడు.

కైలాసరావు నవ్వుతూ "నీ అయిడియా బాగా నే వుంది కానీ దాన్ని సరిగ్గా అమల్లో పెట్టాలి. నేనొక కథ చెప్తా విను" అని ఒక సిగరెట్టు తీసి ముట్టించి పీల్చనారంభించాడు. శ్యామలరావు ఆలోచిస్తూ, మామ చెప్పే కథలు బావుంటాయి, విందామని ఊకొట్టనారంభించాడు.

కైలాసరావు కథ ప్రారంభించాడు. "మేం కాలేజీలో చదువుకునే రోజుల్లో చాలా హుషారుగా వుండేవాళ్ళం. ముఖ్యంగా మా బృందం, అంటే నేనూ, ధర్మారావు, శేషాచలం, సత్యారావు, చాలా స్నేహంగా వుండేవాళ్ళం. మా అందరికీ ఆడవాళ్ళ గురించి ఒకే అభిప్రాయం వుండేది. అదేమిటంటే, స్త్రీకి పురుషునితో సమానార్హత వుండరాదు. ఎందుకంటే స్త్రీకి పురుషునితో సమానమైన తెలివితేటలు గాని, ప్రతిభ గాని సహజముగా లేదు కాబట్టి. ఆ విషయం రుజువు చెయ్యడానికి మేము నడుం కట్టాం. అన్ని సబ్జక్టుల లోనూ ఫస్టు మార్కులు మావే. ఇక డిబేట్ల లోనూ, వ్యాసరచన లోటీలలోనూ, నాటకాలలోనూ, ఒక్క ప్రైజూ ఆడపిల్లలకి వెళ్ళకుండా చేస్తూండేవాళ్ళం. ఆడపిల్లలందరికీ మామీద కక్షగా వుండేది. ఎందులోనూ కూడా వాళ్ళది పైచెయ్యి కాకుండా చూస్తూండేవాళ్ళం.

"కానీ ఒకసారి కాలేజీ వార్షికోత్సవాల సందర్భంలో మ్యూజిక్ కాంపిటీషను ఏర్పాటు చేశారు. మా కెవ్వరికీ మ్యూజిక్ రాదు. అధమం కూని రాగాలయినా తియ్యడం మాకు చేతకాదు. అవాళ మేము ఓటమి నంగీకరించవలసి వస్తుందని దిగులుపడ్డాం. ఎందుకంటే, లక్ష్మి అనే అమ్మాయి చాలా బాగా పాడుతుందనివినికిడి. మాకు పాట రాకపోవడం తల కొట్టేసినంత పనైంది. కాని, అంతలో మా దృష్టిపథంలో విజయకృష్ణ అనే స్టూడెంటు మెరిగాడు. అతను అప్పుడప్పుడు సినిమా పాటలు పాడేవాడు. వెంటనే అతని రూముకి పరిగెట్టాం. నలుగురం అతన్ని చుట్టుముట్టి, అతని పాటని తెగ మెచ్చుకొన్నాం. అటువంటి గానకళా సార్వభౌముడు ఉండికూడా గాన సరస్వతియొక్క అమూల్యాలంకారం, ఆడపిల్లల చేతిలో పడిపోతోందని వాపోయాం. మా వాగ్ధోరణికిలొంగి, విజయకృష్ణ మ్యూజిక్ కాంపిటీషన్‌లో పాల్గొనడానికి వొప్పుకున్నాడు. మధ్యాహ్నం రెండుగంటల్నించి ప్రాక్టీసు చేయించాం. సాయంకాలం పోటీకి తయారయి వెళ్ళాం"

"ఆ వేళ కాలేజీపిల్లలంతా పోటీ చూడటానికి వచ్చారు. ముఖ్యంగా ఆడపిల్లలంతా ఎలాగా విజయం తమదేనని ధీమాతో చాలా ఉత్సాహంగా వున్నారు. చక్కగా లైట్లతోనూ, అందమైన తెరలతోనూ అలంకరింపబడిన స్టేజిమీదకి, కొంతమంది పాడటం అయినాక, హంసనడకతో లక్ష్మి వచ్చి పాడటం ప్రారంభించింది. ఆమె పాడిన ప్రతీ పాటా అందరూ శ్రద్ధతో విన్నారు. గొంతుక చాలా శ్రావ్యమైనది. ఆడపిల్లలందరూ, ఆమెకు మంచి ఎంకరేజిమెంటు ఇచ్చారు. తరవాత విజయకృష్ణ స్టేజి ఎక్కాడు. అతను కొంచెం పొట్టిగా, నల్లగా వుంటాడు. అంత ఆకర్షణీయమైన విగ్రహం కాదు. అందులో అప్పుడే స్టేజివదిలి వెళ్ళిన అందాలరాణి లక్ష్మిముందు మరీ సెకట్టుగా వున్నాడు. అందరూ ఒకవిధమైన విసుగుతో అతన్ని చూచారు. ఆడపిల్లల్లోనూ, మగపిల్లల్లోనూ కూడా చిన్న గుసగుసలు బయల్దేరాయి"

"మరునిమిషంలో అతిమధురమైన ఒక గానం, కాలేజీ ఆవరణంతా నిండిపోయింది. అందరూ స్తబ్ధులయ్యారు. రాగస్వరబద్ధమై, లయానుగుణంగా ప్రవహిస్తున్న ఆ గాన తరంగిణిలో అందరూ మునకలు వేశారు. తన అత్యద్భుతమైన గొంతుకతో జడ్జీలనూ, కాలేజీ విద్యార్థులనూ ముగ్ధుల్ని చేసి విజయకృష్ణ అవలీలగా విజయం సాధించాడు.

"చేతికి ఆ వాత ఏమిటి?"

"ఇదా?! నిన్న మా ఆవిడ ఒక అర్జంటు ఉత్తరం పోస్టు చెయ్యమని ఇచ్చింది. మరిచి పోయాను. ఈ వేళ కూడా మరిచి పోకుండా ఉండడానికి గుర్తుగా ఈ వాత పెట్టింది మా ఆవిడ."

"మరి ఈ వేళ అయినా పోస్టు చేశారా!"

"లేదండి. మా ఆవిడ నాకా ఉత్తరం ఇవ్వడం మరిచి పోయింది."

'ప్రభ' (కడప)

కు[రాళ్ళు పదినిమిషాలు చప్పట్లు[మోగిం చారు విజయకృష్ణకి ఫస్టుప్రైజు ఇచ్చారని తెలియగానే మగపిల్లల ఉత్సాహం చెప్ప తరంకాదు. ఆడపిల్లలందరూ చిన్నబోయి మొహాలు చేసుకున్నారు. లక్ష్మికి సెకండు ప్రైజు ఇచ్చారు. మాకోరిక నెరవేరింది. ఆనాటి నుంచీ విజయకృష్ణను కూడా మాబృందంలో చేర్చుకున్నాం"

"ఆసందర్భంలో మేము అనుకోని సంఘటన ఒకటి జరిగింది. విజయకృష్ణకీ లక్ష్మికీ పరిచయం ఏర్పడి, అది చాలాగాఢంగా వెళ్ళింది అని కొన్నాళ్ళతర్వాత మాకు తెలిసింది విజయకృష్ణ మాబృందంలో ఒకడై మాతో తిరుగుతున్నా, మాతో మనసిచ్చి ఒక విషయమూ చెప్పేవాడు కాదు. మేము మాత్రం దాపరికం లేకుండా ప్రవర్తించేవాళ్ళం. అతని విషయాలేవీ మాతో చెప్ప లేదు. లక్ష్మికీ అతనికీ స్నేహం కలిసిందన్న విషయం మాదగ్గర పూర్తిగా దాచాడు. కానీ ఒకనాడు సత్యారావు, ఈ విషయం మాకు చెప్పేక విజయకృష్ణ సంగతి తెలిసింది. సత్యారావు కాలేజీ వదిలేశాక, క్లాసులో నే కిటికీ ప్రక్కగా కూచుని ఏదో రాసుకుంటూ చాలాసేపు కూర్చున్నాడట. కిటికీ తలుపు సగం వేసుంది. బయటవాళ్ళకు లోపల వ్యక్తి కన్పించదు. కిటికీ పక్కకువచ్చి కొంచెం దూరంలో వెళ్తున్న విజయకృష్ణను పిల్చిందట. విజయకృష్ణ రంగానే రాత్రి సినిమాకి తప్ప కుండా రమ్మని, మెల్లిగా చెప్పి వెళ్ళిపోయిందిట. విజయకృష్ణకూడా సరేనని చెప్పి, ఏమీ తెలియనట్లుగా రెండవవైపు వెళ్ళిపోయాడట. వాళ్ళిద్దరికీ సత్యారావు కిటికీ సందులోంచి ఈ విషయం చూస్తున్నాడన్న సంగతి తెలియదు"

"సత్యారావు ఈవిషయం మాతోటి చెప్పి, విజయకృష్ణ మాస్నేహితుడైయుండి కూడా మాతో విషయం చెప్పకుండా దాచినందుకు మాకు విజయకృష్ణమీద కల్గినకోపం, కసీ, అతనికి సరియైనశాస్తి చేసి తీర్చుకోవాలన్నాడు. మాతోటి తిరుగుతూ మా కెవ్వరికీ కలగని అదృష్టాన్ని చేపట్టినందుకు, అతని మీద మాకు అసూయకూడా కలిగింది. మేమెవ్వరం అంతవరకూ కాలేజీఅమ్మాయిలతో మాట్లాడనైనా లేదు. మేమెవ్వరం అందంలో గాని చదువులో గాని అతనికి తీసిపోం. అతనంటే అంత అందమైన లక్ష్మి, అభిమానం చూపించడం మాకు చాలారోషం కల్గించింది. నేను, ఎలాగైనా ఈవిషయం అతనిచేత చెప్పించి, అతని రహస్యం బట్టబయలు చేసి నలుగుర్లో అతన్ని ఏడిపించదల్చుకున్నాను.

"నాకు అలాంటి బుద్ధిపుట్టడం నామనస్సు యొక్క సంకుచితత్వమేగాని విశాలత్వం కాదు. ఆమె అతన్ని ప్రేమించినందువల్ల మాకుకలిగినసష్టం ఏమీలేదు. కానీ మాదగ్గిర ఈ విషయం అతను దాచడం అది మమ్మల్ని అవమానించడంగా మేము భావించాం. బహుశా అతను ఆ విషయం మాతో ముందే చెప్పివుంటే మేం చాలా సంతోషించి అతన్ని అభినందించి వుండేవాళ్ళం. అతను దీన్ని రహస్యంగా వుంచడంవల్ల, నాకు ఎలాగైనా అతని నోటంట ఆ విషయం చెప్పించాలని బుద్ధిపుట్టింది. నాకు ఆలోచించినకొద్దీ, అతను ఆ విషయం మాతో చెప్ప కుండా దాచుకోవడంలో, మమ్మల్ని తన స్నేహానికి తగనివారిగా భావిస్తున్నట్లనిపించింది. స్నేహం అంటే మా వుద్దేశంలో ఒకరి రహస్యాల్ని ఒకరికి పూర్తిగా మనస్సు విప్పి చెప్పుకోవడమేను. పైగా అతను అంత రహస్యంగా దాచుకున్న విషయాన్ని, అతని చేత చెప్పించినప్పుడే మా తెలివి తేటలికి సార్థకత అనుకున్నాం. అతన్ని డైరెక్టుగా అడిగితే చస్తే చెప్పడు. పైగా మానుంచి దూరం కావచ్చును. ఆ ఒక్క విషయంలో తప్పతక్కిన అన్ని విషయాలలోనూ మాతో చనువుగా వున్నాడు. అందుకని అతన్ని అతి జాగ్రత్తగా 'టాకిల్' చేసి ఆ విషయాన్ని అతని దగ్గర్నుంచి పూర్తిగా లాగవలసిన బాధ్యత నాపై వేసుకున్నాను."


"ఇది సాధించడానికి నేనొక చిన్నపథకం ఆలోచించాను. దాని ప్రకారం, నేను కూడా మా మిత్రబృందంతో ముభావంగా వున్నట్లుగా, విజయకృష్ణ వున్నప్పుడే మెలుగుతూండేవాడిని. పైగా అతను చూస్తూండగా ఏదో పరధ్యానంలో వున్నట్లూ, హృదయంలో ఏదో రహస్యాన్ని దాచుకుని బాధపడుతున్నట్లూ నటిస్తూండేవాడిని. వెన్నెల రాత్రులలో ఒంటరిగా షికారుకు వెళ్తూ, ఆ విషయం విజయకృష్ణ కంట పడేలా ప్రవర్తించాను. నేనూ విజయకృష్ణా మాత్రమే వున్నప్పుడు, ప్రేమగీతాలూ విరహగీతాలూ ఏవైనా వస్తే పాడమనేవాణ్ణి. అతను పాడుతూంటే నిజమైన ప్రేమికుడిలా అలా విచారంలో మునిగిపోయేవాణ్ణి. మా మిత్రబృందం ఇదంతా నే నాడే నాటకం అని గ్రహించి, మమ్మల్నిద్దర్నీ వదిలేసి, వాళ్ళు వేరే తిరుగుతూండేవారు.

"రాను రాను నాకూ విజయకృష్ణకు మునపటికన్నా సన్నిహితత్వం ఎక్కువైంది. ఎంతసేపూ అతనితో ప్రేమా, స్త్రీలతత్వం వీటిగురించి చర్చించేవాణ్ణి. అతని మనో భావాలు కనిపెట్టటానికి ప్రయత్నిస్తూండేవాణ్ణి అతను చాలాకాలంవరకూ తన హృదయాన్ని విప్పిమాట్లాడలేదు. ఒకనాటి సాయంకాలం అతను చాలా వుత్సాహంగా కన్పించాడు. ఆవాళ భోంచేశాక ఇద్దరం నదివొడ్డుకు షికారు బయల్దేరాం. ఆవాళ కృష్ణపక్షపు చవితి, వెన్నెల కొంచెం ఆలస్యంగా వచ్చింది. గోదావరి ఒడ్డున ఇసకలో కూచొని, దూరాన చవితి చంద్రుడుదయిస్తూంటే, నేను విజయకృష్ణా ప్రేమ గురించి



* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును సాధా : రు. 3
స్పెషల్ : రు. 5 అదనపు స్పెషల్ : 8/-
ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయండి.
P. Devee & Co (M-1) Calcutta-40.

శ్రీబాలాంజనేయప్రశ్న
మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వ లైను, అరండల్ పేట, గుంటూరు-2.


పెప్స్ గొంతు మరియు
గుండె జబ్బులను
మీరు
సేవించేయడల
మీ దగ్గు త్వరితంగా పోవును
పెప్సును చప్పరించి, నొప్పిని నివారించే శక్తివంతమైన ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబునుగలిగించే క్రిములను చంపును. పెప్స తక్షణ నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.

ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును.
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నది.
ని. ఇ. ఫుల్ ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ, 8గ, సైనప్ప నాయకన్ వీధి, మద్రాసు-1

## అందానికి మంచిదారి

మీ జీవిత విజయాలకు అందం అవుసరం. గ్లోరియా అనే సౌందర్యపోషకాన్ని ముఖానికి వ్రాసి తుడిచినంతలో, మంచి కాంతిని, చక్కటి అందాన్ని వెంటనే తెస్తుంది. మీ అందం, దినదినాభివృద్ధికి, నెలకు అధమం కొన్ని సార్లు అయినా గ్లోరియాను వాడండి. ముఖంమీది మొటిమలను, మచ్చలను, ముడుతలను నమ్మకంగా పోగొడుతుంది. గ్లోరియా యొక్క సౌందర్యపోషకశక్తివల్ల మీ ముఖములోని, అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి, ఆకర్షణీయమైన లేతదనాన్ని తెస్తుంది. మొదటి పూతతోనే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్ని యిస్తుంది. ఒకసారి వాడిచూస్తే, మీ రెప్పుడూ విడువరు.

అన్ని షాపుల్లోను దొరకును.

JANITA PRODUCTS, ELURU, ANDHRA.






మద్రాసు ఏజెంట్లు: మెసర్సు బలభాయ్ & కంపెని, మద్రాసు.
ఎగుమతి వివరాల కన్నిటికి మెసర్సు ఎం. ఎం. ఖంభట్ వాలా అహమ్మదాబాద్ వారిని సంప్రతించండి. శ్రీకాకుళం స్టాకిస్టు: శ్రీకృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్సు, పాలచెట్టు రోడ్, శ్రీకాకుళం.


# వారిజాక్షులందు

మాట్లాడుతూ సంభాషణ క్రమంగా కాలేజీ ఆడపిల్లలమీదకి తిప్పాం. అందులో లక్ష్మి ప్రసక్తి రాగానే నేను "ఆ అమ్మాయి చాలా మంచిది" అన్నాను.

విజయకృష్ణ హఠాత్తుగా నన్ను "ఏమోయ్, కైలాసరావు నువ్వు ఎవర్నైనా ప్రేమించావా?" అని అడిగాడు. నేను ఒక్క నిమిషం ఆలోచించాను. ఇన్నాళ్ళూ నేను ప్రేమలో వున్నట్లు నటిస్తూ, ఇప్పుడెవర్నీ ప్రేమించలేదు అంటే అతను తన రహస్యాన్ని దాచేసుకొని ప్రసంగం మార్చెయ్యొచ్చు. అంతకన్నా, నేనూ ప్రేమిస్తున్నాను అంటే, అతను తన ప్రేమ విషయం నాతో చెప్పుకుని, నా సానుభూతి కోరవచ్చు. అందుకని నేను "అవునోయ్" అన్నాను. "ఎవర్ని"? అని అడిగాడు. అతనలా సూటిగా అడగడంతో నా పరిస్థితి చిక్కుల్లో పడిపోయింది"

"అయినా కొంచెం ఆలోచించి గాంభీర్యం నిలబెట్టుకోవాలని నేను "నువ్వెవర్నైనా ప్రేమించావా?" అని అతన్నడిగాను. అతను చిరునవ్వు నవ్వుతూ, "నేను ఒక వ్యక్తిని ప్రేమిస్తున్నాను. నీలాంటి ఆప్తమిత్రుడితో చెప్పాలని ఎన్నాళ్ళబట్టో అనుకుంటున్నాను. ఇవాళ మనం ఇద్దరం ప్రేమిస్తున్న అమ్మాయిల పేర్లు చెప్పుకుందాం. మనకు దాపరికం ఉండకూడదు. నిన్ను నేను మనస్ఫూర్తిగా నమ్మదల్చుకున్నాను. కాని నువ్వుకూడా నన్ను నమ్మి నీ విషయం చెప్పాలి" అన్నాడు. నేను సరేనన్నాను."

"అతను ముందర నన్ను చెప్పమన్నాడు. అతని మొహాన్ని పరీక్షించాను. అందులో ఇంకా నేను మోసం చేస్తానేమో అన్న సందేహం వున్నట్లు తోచింది. నేను అబద్ధమైనా చెప్పి అతనికి నామీదవున్న నమ్మకం నిలబెట్టుకోవాలనుకున్నాను. అంతవరకూ వచ్చాక నేను చేస్తున్న పనిమీద నాకే అసహ్యం వేసింది. కాని ఆ పరిస్థితులో వున్న విషయం చెప్తే అతనికీ నాకూ వైరం తప్పదు. ఎలాగో ఒకమ్మాయి పేరుచెప్తే, ఇంక అతని ప్రేమ రహస్యాన్ని లాగెయ్యొచ్చు. అయినా "వారిజాక్షులందు, వైవాహికములందు - బొంకవచ్చు" నని చెప్పారు కాబట్టి ఒక చిన్న అబద్ధం ఆడ నిశ్చయించాను. కాలేజీలో అందరికన్నా బెట్టుగానూ, స్టయిలిష్‌గానూ వుండే ఉషాదేవిని ప్రేమిస్తున్నానని చెప్పాను"

"అతను ఆశ్చర్యపోయి "నిజంగా ఉషాదేవిని ప్రేమిస్తున్నావా?" అన్నాడు. ఉషాదేవిని చాలా సార్లు డిబేట్సులో నేను

ఓడించాను. అందుకని ఆమెను నాకు ఆడపిల్లలలో ప్రతిస్పర్థిగా అందరూ భావించేవారు. అయినా నాకు చటుక్కున తోచిన పేరదేను. విజయకృష్ణ రెట్టించినప్పుడు, అవునని జవాబిచ్చాను. అంతటితో వూరుకోక "ఆమె నిన్ను ప్రేమిస్తోందా?" అని అడిగాడు. ఆ విషయం నాకు తెలియకపోయినా, ఒక అబద్ధం ఆడాక, దానిని నిలబెట్టుకోడానికి పది అబద్ధాలాడవలసిందే. అందుకని "ప్రేమిస్తోంది" అన్నాను. ఇంకా అతన్ని మాట్లాడనిస్తే ఏమేమి చిక్కు ప్రశ్నలు వేస్తాడో అని, "కాని మా ప్రేమకి చాలా అటంకాలున్నాయి. ఆమె తలిదండ్రులు ఒప్పుకోవటం కష్టం. మేం కలుసుకోవటమే చాలాకష్టం. ఒక్కసారి మాత్రమే కలుసుకున్నాం. మరి కలుసుకునే అవకాశం ఉన్నట్లు తోచదు. మాది భగ్నప్రేమే అవుతుందేమో. పోనీలే నువ్వెవరిని ప్రేమించావో చెప్పు. నీ ప్రేమైనా భగ్నప్రేమ కాకుండా వుండాలని ఆశిస్తున్నాను" అన్నాను.

"అతను కొంచెం ఆలోచించి మొదలెట్టాడు. "మీ అందరికీ నేను చాలాకృతజ్ఞుణ్ణి. ఆ వేళ మ్యూజిక్ కాంపిటేషనులో గెల్చిన దగ్గర్నుంచి లక్ష్మికీ నాకూ పరిచయ మేర్పడింది. మేము క్రమంగా ఒకరినొకరు అర్థం చేసుకుని ప్రేమించుకున్నాం. రోజూ సాయంకాలం నేను వాళ్ళింటిదగ్గరే గడుపుతూంటాను. తనపాటలు నన్నూ, నాపాటలు ఆమెనూ ఆనందడోలికల్లో ఊగిస్తున్నాయి" అని తనకీ లక్ష్మికీ ఎలా స్నేహమేర్పడిందో, ఎలా ప్రేమలేఖలు వ్రాసుకుని ఆనందించుకొనేవారో, మొదట్లో ఎలా రహస్యంగా కలుసుకొనేవారో, తరువాత ఆమె, అతన్ని, తనయింటికి తీసుకెళ్ళి తన తలితండ్రులకెలా పరిచయం చేసిందో అన్నీ చెప్పాడు. నేను ఎలాగైనా అతనిరహస్యాన్ని సాధించాను కదా అని గర్వంతో పొంగిపోతూ, అవాళ రాత్రి వీడికథ మా మిత్రబృందంతో చెప్పి టాం టాం కొట్టాలని ఆలోచిస్తున్నాను. కాని నాసంతోషం ఆట్టేసేపు నిలవలేదు.

"ఎందుకంటే అంతలో విజయకృష్ణ, "నీ ప్రియురాలైన ఉషాదేవి, లక్ష్మికి ప్రాణస్నేహితురాలు. నేను లక్ష్మితో చెప్పి నువ్వు ఉషాదేవిని కలుసుకునే ఏర్పాటు చేయిస్తాను" అన్నాడు. నామీద పిడుగు పడ్డట్లయింది. ఏదో ఆషామాషీగా ఆడిన అబద్ధం ఇలాంటి పరీక్షలకు నిలవవలసి వస్తుందని నేనూహించలేదు. ఉషాదేవి పేరెత్తినందుకు నన్ను నేను తిట్టుకున్నాను. అలక్ష్మి సంగతీ, విజయకృష్ణ సంగతీ ఎత్తినందుకు మరి నాలుగక్షింతలు నామీద నేనే వేసుకున్నాను. వెంటనే, అతనితో "వద్దు. తన ప్రేమగురించి ఎవరికీ తెలియనివ్వడం ఉషాదేవి ఇష్టపడదు. నేనే వీలయినప్పుడు ఆమెను కలుసుకుంటాను," అని అన్నాను. అతను సరేనన్నాడు. తర్వాత ఇద్దరమూ మా రూములకు వెళ్ళిపోయాం.

"నేను ఎందుచేతనో విజయకృష్ణ విషయం మా మిత్ర బృందానికి వెంటనే చెప్పలేకపోయాను. ఉషాదేవిపేరు తెచ్చినందుకు, అబద్ధం ఆడినందుకూ నాలో నేను చాలా బాధపడాను. జీవితంలో ఇంకా అనుభవం లేని రోజులవి. స్టేజిమీద గంభీరమయిన ఉపన్యాసాలివ్వడమే గాని, జీవిత సమస్యల నెదుర్కొనడం తెలియదు. అందుచేత నా మనసులో కొంచెం భయం కూడా ప్రవేశించింది.

"మూడురోజుల తర్వాత విజయకృష్ణ ఒక ప్రమాదకరమైన వార్తను తెచ్చాడు. ఇద్దరం షికారుకి వెళ్ళాం. విజయకృష్ణ, "కైలాసరావు, నీ ప్రేమగురించి లక్ష్మితో చెప్పాను లక్ష్మి చాలా సంతోషించింది. ఆదివారం నాడు ఎక్కడికైనా ఒకచోటికి పిక్నిక్ ఏర్పాటుచేసి ఉషాదేవిని తీసుకువస్తానంది. నేను గోదావరి లంకల్లో అయితే బాగుంటుందన్నాను. బోట్లమీద వెళ్ళొచ్చు. లక్ష్మి ఎల్లుండి వెళ్ళి అన్ని ఏర్పాట్లూ చేస్తుంది ఆదివారం పిక్నిక్‌లో ఉషాదేవితో నువ్వు స్వేచ్ఛగా మాట్లాడచ్చు" అన్నాడు. నాపని ఖూనీ అయినట్లయింది. రెండు నిమిషాలదాకా తేరుకోలేకపోయాను. గొంతుక ఎండిపోయింది. విజయకృష్ణతో ఏదేదో చెప్పుదామనుకున్నాను కానీ, చెప్పలేకపోయాను అసలు ఇలాంటి వార్తలకు ఎలాంటి రియాక్షనివ్వాలో కూడా తెలియలేదు. మెల్లిగా తేరుకొని, "లక్ష్మి, ఉషాదేవిని ఎప్పుడు కలుస్తుంది?" అని అడిగాను. నా వుద్దేశం ఈ లోపల మా వూరికి బండి ఎక్కుదామని, విజయకృష్ణ, "ఎల్లుండి శుక్రవారంనాడు," అన్నాడు నాకు మొహం తిరిగినట్లయింది.

"జరగబోయేదంతా ఒక్కసారి ఊహించుకున్నాను. లక్ష్మి, ఉషాదేవి దగ్గరకు వెళ్తుంది. ఈ విషయం ఎత్తుతుంది. వెంటనే ఉషాదేవి "అంతా అబద్ధం. అతన్ని నేను ప్రేమించలేదు. నాకతన్ని కలుసుకోవాలని లేదు" అంటుంది. ఆ సంగతి లక్ష్మి విజయకృష్ణకి చెబుతుంది. ఆ యిద్దరూ నన్ను కట్టి అబద్ధాలకోరు క్రింద లెక్కకట్టారు. లక్ష్మి ఆడపిల్లలందరితో చెప్తుంది. విజయకృష్ణ మగపిల్లలందరితో చెప్తాడు. నా పరువంతా పోతుంది. అందరూ నన్ను హేళన చేస్తారు. ఉషాదేవి నన్ను అసహ్యించుకొంటుంది. ఇలా ఆలోచిస్తూవుంటే నా చుటూ ప్రపంచం గిర్రున తిరిగినట్లయింది. ఎలాగో షికారు ముగించి రూముకి వెళ్ళాను."

"రాత్రంతా నిద్రపట్టలేదు. ఒక్కొక్కసారి నాకు రాబోయే అప్రతిష్ఠను తల్చుకొని, ఎవ్వరికీ కనిపించకుండా, ఎక్కడికైనా పారి




చీలమండ బెణికిందా?


అమృతాంజనము

కొంచెం రాయండి


వెంటనే గుణం కనిపిస్తుంది!

మీకు అమృతాంజనము ఎప్పుడు కావలసివస్తుందో మీకే తెలియదు. ఇంట్లో ఎప్పుడూ ఒక బుడ్డిని ఉంచండి. ఎంతైనా నమ్మకమైనది.




అమృతాంజన్ లిమిటెడ్
14/15, ఆర్ముగ రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ

# నారసింహ లేహ్యాం




బంగారుతో చేరినది. మేహము, రక్తక్షీణత, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 200. పత్రిక రు.3-8-0. పోస్టేజి రు.1-1-0
పి. సి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద వనశాలం.
పెరిదేవి (PO) నెల్లూరుజిల్లా.

**ఆయుర్వేదౌషధములు.**

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ

**వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.**

చింతలూరు

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.


ఏజన్సీ:-2, రతిన్ బజారు, మద్రాసు-3.



**PAKCO** పాక్కో స్లో స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు




మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: LAMP **K. S. SHIVJI & CO,** (Estd 1903)

Phone: 8617 పోస్టుబాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1







# వారిజాక్షులందు

పోదామా అనిపించేది. విజయకృష్ణ విషయంలో జోక్యం కలుగజేసుకున్నందుకు తగిన శాస్తి జరిగిందనిపించింది. ఇంకెప్పుడూ ఎవరి రహస్య విషయాలలోనూ జోక్యం కల్గించుకోకూడదనిపించింది. కానీ ప్రస్తుత సమస్య తీరేదెట్లా? మొహం తప్పించడం సులభమే గాని, దానివల్ల మనం చేసిన తప్పు ఇంకా స్పష్టమౌతుంది. లేదా అంటే శుక్రవారం నాటి సాయంకాలంకి నా బండారం బయట పడుతుంది"

"అప్పుడు నా ఆలోచనలన్నీ ఉషాదేవి మీదికి పరిగెత్తాయి. ఆ అమ్మాయిని అనవసరంగా రచ్చకెక్కించిన వాణ్నయ్యాను. ఆమె ఏ పాపమూ ఎరుగదు. ఎంత తనకి ప్రతిస్పర్థిగా పోటీచేస్తూన్నా, నన్ను చూసినప్పుడల్లా మర్యాదగా చిన్న చిరునవ్వు నవ్వేది. అలాంటి ఆవిడ పేరు అనవసరంగా పైకి తీసుకు వచ్చాను. ప్రస్తుతం నా ముఖ్య కర్తవ్యం ఆవిడకీ విషయమంతా చెప్పి ఆవిడను క్షమాపణ వేడుకోవడం, తిరువాత వీలైనంతవరకూ ఆమెను ఆదివారంనాటి పిక్నిక్కు రానియ్యకుండా చెయ్యడం. ఎందుకంటే, ఆమెకూ నాకు బొత్తిగా పరిచయం లేని సంగతి విజయకృష్ణకు తెలియకూడదు. ఎలాగో ఆమె ఏదో ఒక సాకు బెట్టిగానే సిందంటే, తరవాత మెల్లిగా ఈ వ్యవహారం లోంచి బయట పడచ్చు. అంతగా వస్తే తరువాత మేమిద్దరం దెబ్బలాడుకున్నామని చెప్పవచ్చు. ఎందరు ప్రేమికులు మధ్యలో కలహాలాడుకొని దూరమైపోలేదు?


"అలా ఆలోచించి, ఎలాగైనా ఆమెను ఒంటరిగా కలుసుకోవటానికి నిశ్చయించాను. దానికి కాలేజిలో లాభంలేదు. పగటిపూట ఊళ్లో ఆమెతిరిగే ఏ ప్రదేశంలోనైనా ఆమె ఒంటరిగావుండటం కష్టం. కాబట్టి రాత్రి ఆమె ఒక్కర్తె స్టడీరూములో చదువుకుంటున్నప్పుడు కలుసుకోవాలి. కాని దానికి చాలా చిక్కులున్నాయి. ఒకటి, రాత్రి పూట ఒంటరిగావున్న ఆడదానిగదిలోకి మగవాడు వెళ్లడం తప్పు. ఎలాగో వెళ్ళడానికి ప్రయత్నంచేసినా, ఆమె తలుపు తియ్యగానే నన్నుచూసి కెవ్వున కేకవేసి, నా మొహంమీదే తలుపు బిడాయించి ఇంటిల్లిపాదినీ లేపి నన్ను తరిమేట్టు చేసిందంటే మరి నా స్థితి చెప్పక్కరలేదు. అందుకనే ఆవిణ్ణి భయపెట్టయినాసరే ముందర ఆవిడ గదిలోకి ప్రవేశించి, తలుపువేసి ఆమెతో మాట్లాడాలి. అందుకోసం వీలైతే దొంగలా నటించాలి.

"ఇంతఅవసా పడడంతప్ప, వేరేగత్యంతరం

ఇల్లూ, పరిసరాలూ, ఆమె చదువుకునే గదీ, అన్నీ పరిశీలించి వచ్చాను. నా అదృష్ట వశాత్తు ఆమెకు మేడమీద చదువుకునే అలవాటుంది. మర్నాడు పగలు ఆమె ఇంటిని పరీక్షించాను. ఆమె తలిదండ్రులకు ఇద్దరే కూతుళ్లు. మగపిల్లలు లేరు. ఉషాదేవి చిన్నది. వయస్సు 20 ఉండవచ్చు. పెద్దామె పెళ్ళయి కాపరం చేస్తోంది. ఆమెకు పాతికేళ్ళుంటాయి. ఉషాదేవి మేడమీదగదనే ఎక్కువ వాడుతుంది. ఆగదిలో రాత్రి ఆమె ఒక్కర్తే ఉండవచ్చును. మేడ ఎక్కడానికి మెట్లు ఇంట్లోంచివున్నా, వాటర్ పైపు సహాయంతో మేడ ఎక్కవచ్చును. అన్నీ బాగానే వున్నాయి. ఆవేళరాత్రి నేను చెయ్యవలసిందంతా ఆలోచించుకున్నాను. మేడఎక్కి ఆమె చదువుకుంటూంటే తలుపు తట్టుతాను. ఆమె ఎవరో ఇంట్లోవాళ్ళనుకుంటుంది. నేను ముఖం కన్పించకుండా ఏదో గుడ్డ అడ్డంపెట్టుకొని, ఆమె తలుపు తియ్యగానే లోపలికి జొరబడబోతాను. ఒకవేళ అరవబోతే కత్తో పిస్తోలో చూపించి లోపలికి నడవమంటాను. ఆమె లోపలికి నడుస్తుంది. అప్పుడు తలుపువేసేసి ఆమెకు విషయమంతా చెప్తాను. నాదగ్గర ఒకచిన్నబాకు ఉంది. అది జేబులో పెట్టుకుని, రాత్రి పదిగంటలయింతర్వాత బయల్దేరాను.

"ఆమె ఇంటి దగ్గరికి చేరుకొని, మేడగది కిటికీవైపు చూచాను. నేను అనుకొన్నట్టే ఆమె ఒంటరిగా చదువుకుంటోంది. ఆవీధిలో జనం ఎక్కువ తిరగటం లేదు. జాగ్రత్తగా గోడ ఎక్కి, గోడమీదనుంచి వాటర్ పైపు సహాయంతో మేడమీదికి ఎక్కాను. ఆమె గదివద్దకు చప్పుడు చెయ్యకుండా వెళ్లాను. తలుపు తీసే ఉంది. దాంతో నా మనస్సు కొంత కుదుటబడింది. కొంచెం తొంగి చూశాను. ఆమెకు వెనకవేపు తలుపు ఉండడంవల్ల, టేబుల్ దగ్గర కూర్చొని చదువుకొంటున్న ఆమెకు నా రాక తెలియలేదు. ఆలస్యం చేస్తే క్రిందనుంచి ఎవరైనా రావచ్చును. మెల్లిగా గదిలోకి ప్రవేశించి, తలుపులు వెయ్యడానికి సిద్ధమయ్యాను. ఆమె ఆ కొంచెం చప్పుడుకే వెనక్కి తిరిగిచూచింది.

"ఆమె ముఖం చూడగానే నాకు గుండె ఆగిపోయినట్టయింది. ఎందుకంటే ఆమె ముఖంలో, కొద్దిపాటి ఆశ్చర్యం కనిపించినా, నే నూహించిన భయంగాని, ఖంగారుగాని ఎంతమాత్రం లేదు. పైగా నన్ను చూచి లేచి నిలబడి మర్యాదగా "రండి" అని ఆహ్వానించింది. నే ననుకున్న పని ఒక్కటీ చెయ్యలేకపోయాను. పైగా నా వళ్ళంతా రాయిలాగ [illegible]కుండా ఉండి పోయింది. ఆవిడ [illegible] ర పోతూ చూశాను. కాని వెం[illegible] యాంత్రికంగా, "మీతో [illegible] లి. ఎవ



"నేను పండుకొనేటప్పుడు నిన్నటిలాగ అల్లరిచేశావంటే చంపేస్తాను! జాగ్రత్త!!..."

చిత్రకారుడు—అచ్చి రఘురామరెడ్డి (మద్రాసు)

రైనా చూస్తే బాగుండదేమో? తలుపులు వేసేస్తాను" అన్నాడు తడబడుతూ.

ఆమె నవ్వుతూ "నాతో మాట్లాడటానికి వస్తే భయమెందుకూ? తలుపులు వెయ్యొద్దు. అలా కూచోండి" అని కుర్చీ చూపించి, "మీరు చెప్పబోయేది కొంత నాకు తెలుసు" అంది.

"నా కాశ్చర్యం వేసింది. కాని ఆమె ఆ మాట అనటంతోటే నాకు చాలా ధైర్యం వచ్చింది. అంతే కాకుండా నాపనిని చాలా మట్టుకు తేలిక చేసినందుకు ఆమెను నా మనసులో ఎంతో మెచ్చుకున్నాను. ఒక్కసారిగా ఆమె చూపించిన మర్యాదకి, ఆమె అంటే నాకు ఎక్కడలేని అభిమానం, చనువూ పుట్టుకొచ్చాయి. దాంతో నా మనసులో ఉన్నదంతా ఆమెముందు వాగేశాను. "మీరు నన్ను క్షమించాలి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో, ఒక మిత్రుడితోటి మీ గురించి ఒక అబద్ధం ఆడాను" అని నేను ప్రారంభించాను. ఆమె "ఏమిటా అబద్ధం?" అని అడిగింది. చెప్పడానికి చాలా చిన్నతనం వేసింది. అయినా చెప్పక తప్పదు.

"నేను, "ఏమీ లేదు—మనిద్దరం ప్రేమించుకున్నాం—అని. కాని ఆ మిత్రుడు అది నిజమని నమ్మి, తన స్నేహితురాలితో చెప్పి మిమ్మల్ని ఆదివారం ఒక పిక్నిక్కు వచ్చే ఏర్పాటు చేస్తామన్నాడు" అని, ఆమె మొఖంవేపు చూశాను. ఆమె వస్తూన్న నవ్వు నాపుకొని కళ్లు చమత్కారంగా విశాలం చేసి, "అలాగా! పిక్నిక్‌లంటే నాకు చాలా సరదా" అంది. నాకు ఆమె కళ్లు అంత అందమైనవని, మునుపు తెలియదు. ఆమె అందం చూస్తూ ఎంతసేపు కూర్చుంటే ఏం లాభం? నేను వచ్చిన పని అతి క్లిష్టమైనది. అందుకని నేను, "మరి ఈ పిక్నిక్ ఏర్పాటు చెయ్యడంలో వాళ్ళ వుద్దేశం వేరు. అందుకని మీరు ఎలాగయినా ఆ పిక్నిక్కు రావద్దని ప్రార్థిద్దామని వచ్చాను" అన్నాను. అలా చెప్పాక నా మనసు కొంచెం తేలిక పడింది.

"ఆమె కొంచెం ఆలోచించింది. నా కళ్లు ఆమె ఆకారాన్ని పరిశీలిస్తున్నాయి. ఆమె తెల్లని శరీరచ్ఛాయమీద, లేత ఆకుపచ్చ చీర, అదే రంగు జాకెట్టూ వేసుకొంది. ఆమె సన్నని నడుమూ, ఉన్నత వక్షస్థలమూ కూడా దొంగతనంగా చూస్తున్నాను. ఆమె విశాలమైన నుదురు, చిన్న ముక్కు, చిన్న నోరూ, నుదుటిమీద చిన్న బొట్టూ అన్నీ నా మనసులో చేరి అల్లరి ప్రారంభించాయి. ఆమె శాంతంగా "నేను పిక్నిక్కు వస్తే మీకేమైనా అభ్యంతరమా?" అని అడిగింది.

"నాకేం జవాబు చెప్పాలో తోచక "లేదు. కాని—" అని ఏమీ అనలేక ఆమె మొహంకేసి చూస్తూ వుండిపోయాను. ఇద్దరికళ్ళూ కలుసుకున్నాయి. ఆమెకళ్ళు నానుంచి ఏదో సమాధానంకోసం ఎదురుచూస్తున్నాయి. ఆమెను చూస్తున్నకొద్దీ నన్ను యేదో చక్కని ఆనందం పలకరిస్తున్నట్టయింది. ఆరాత్రి—ఆమెగదిలో, ఆమెతో ఒంటరిగా అంతరంగిక విషయాలు మాట్లాడటం, ఏదో స్వప్నంలో తేలిపోతున్నట్టుగా వుంది.

(52వ పేజీ చూడండి)

ఇంతలో క్రిందినుంచి "అమ్మాయ్", అని కేక వినిపించింది. నేను గబుక్కున లేచాను. లేచి, వచ్చినవిధంగానే వెళ్ళిపోదా మను కున్నాను. ఆమె లేచి, "ఫరవాలేదు, మీరు వుండండి. నేను ఇప్పుడే క్రిందికి వెళ్ళి అయిదు నిమిషాల్లో వస్తాను. అంతదాకా ఆ మేగ జైనులు చూస్తూవుండండి" అని క్రిందికి వెళ్ళిపోయింది.

"ఆమె అంతవినువుగా నన్ను రాత్రిపూట తనగదిలో కూర్చోబెట్టి వెళ్ళిపోవడం నాకు చాలా సంతోషంగా వుంది. ఆ ఇల్లూ, ఆ రూము నాకెంతో పరిచయమున్న వాటిలాగ కన్పించాయి. ఆ రూములో కూచొని అంతకుపూర్వం కూడుగోజాల్సించి నేను కున్న మనోవేదన అంతా మర్చిపోయాను. ఆమెరూము చాలాశుభ్రంగా, అందంగా వుంది. ఒకమంచం, రెండు బీరువాలు, ఒక టేబిలు, మూడు పేముకుర్చీలూ వున్నాయి. టేబిల్ మీద లాంపూ, పుస్తకాల రాక్, అన్నీ చక్కగావున్నాయి. గోడమీద ఇద్దరమ్మాయిలు కలిసి తీయించుకున్న ఫోటో వుంది. బట్టలస్టాండుకు ఒక నైలాన్‌చీర, ఒక వెల్వెట్ జాకెట్టూ వున్నాయి. గుబుబ్బుంగా వాసన్నాకర్షించింది. గోడకువున్న చిన్న నైజు అద్దం, టాయిలెటు సామానులతో వున్న ముచ్చటైన ప్లాస్టిక్ టాయిలెట్ స్టాండు."

యాలకాయలు, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేదు.
రుచి
అన్ని కిరాణాకొట్లలో దొరకును.
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది.
నానా శాస్త్రి బ్రదర్స్, విజయవాడ -2

పండిత
డి. గోపాలాచార్యులువారి
అరుణా
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేటు)లిమిటెడ్
మద్రాసు.17

# పారిజాతపుష్పము

(31వ పేజీ తరువాయి)

"ఆమె నవ్వుతూ ఇచ్చిన 'లైఫ్' మేగజైనులు తిరగేస్తున్నానే కాని, నామనస్సులో ఉషాదేవే మెదుల్తోంది. ఆమె నావైపు చూసినప్పుడు చూపుల్లో ఏవో అంతరార్థాలు దాలో ఏవేవో భావాల్ని కెచ్చగొడుతు న్నాయి. ఆమెను నేను నిజంగా ప్రేమిస్తు న్నానేమో ననిపించింది. ఆమెకు నేనంటే చాలా ఇష్టమున్నట్లు కన్పిస్తోంది. ఆమె నే చెప్పిన మాటలకి ఎంతో కోపం తెచ్చుకుం టుందనుకున్నాను. అలాంటిది ఆమె నా రాకకీ, నా మాటలకీ చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తోంది."

"ఇంతలో ఆమె వచ్చింది. వస్తూనే అల్మైరు తలుపు తెరచి, అందులోంచి ప్లాస్కు, రెండు కప్పులు, బిస్కట్ల టిన్నూ తీసుకవచ్చి టేబిలుమీద పెట్టింది. రెండు కప్పుల్లోనూ టీ పోసి, ఒక సాసరులో బిస్కట్లు వేసి నా కిచ్చింది. ఇచ్చి ఆమె, "తీసుకోండి" అంది ఎంతో ఆప్యాయంగా. నేను నవ్వుతూ "థాంక్స్" అన్నాను. ఇంకే మనాలో తోచలేదు. టీ త్రాగడం మొదలె ట్టాను. ఆమె నా కేపు చూస్తూండడం గమ నించి, "మీరు త్రాగండి" అన్నాను. ఆమె సరే అన్నట్లు తల వూపింది. కాని తీసుకో లేదు. ఆమె ఏదో మాట్లాడబోయి వూరు కుంది."

"నేను, "ఏమిటి అనబోయారు?" అని అడిగాను. ఆమె నవ్వుతూ "ఏమీ లేదు, ఈమాత్రం విషయానికి మీరు ఇంత సాహసం చేసి అర్ధరాత్రి రావాలా?" అని అడిగి, నా కేపు నిదానంగా చూసింది. ఆమె అడిగిన ప్రశ్న నాకు ఎక్కడో, హృదయంలో, లోతుగా ఉన్న ప్రదేశంలోకి వెళ్ళి తగిలింది. నాకు తెలియకుండానే నాలోంచి జవా బుగా, "అందుకే కాదు, చాలా కాలం నుంచి మిమ్మల్ని కలుసుకోవా లనుకుంటు న్నాను" అన్న మాటలు వెలువడ్డాయి."

"ఆమె కొంటెగా చూస్తూ "నిజంగానా?" అంది. నేను, "నిజం" అన్నాను. ఆమె, తల కొంచెం ప్రక్కకి త్రిప్పి, నేలపై చూస్తూ "దేనికి?" అంది.

"మళ్ళీ నా బుర్ర ఖాళీ అయింది. జవాబు ఏం చెప్పాలో తెలియక, కిటికీలోంచి బయ టకి చూచాను. దూరంగా ఆకాశంలో అష్టమినాటి చంద్రుడూ, నక్షత్రాలూ కన్పి స్తున్నాయి. ఆమె ముఖంలోకి చూశాను. ఆమె నన్ను పరీక్షగా కన్పెడుతోంది. నేను "ఏమో నాకు తెలియదు" అన్నాను. ఆమె చాలా చిన్నబుచ్చుకొంది. నాకుమాత్రం ఆమె అలా చిన్నబుచ్చుకోవడం బాగా కను పిప్పయింది. ఇందాకటినుంచీ, ఆమె నా నుంచి, దేన్ని ఆశిస్తోందో ఒక్కసారి నాకు బోధపడింది. వెంటనే చేతిలో ఉన్న కప్పు టేబిలుమీద పెట్టి, లేచి ఆమె దగ్గరగా వెళ్ళి ఆమె చేతుల్ని నా చేతుల్లోకి తీసుకొని, "ఉషా దేవీ, మిమ్మల్ని నేను ప్రేమిస్తు న్నాను" అన్నాను. ఆమె కుర్చీలోంచి లేచి నాకు దగ్గరగా వచ్చి తన చేతుల్లో నా చేతుల్ని పట్టుకొని, నా మొహంకేసి చూస్తూ, సంతోషంగా, "మీరా!" అంది. నేను, ఆమెను ఇంకా దగ్గరికి తీసుకొని "అవును, అది నా తప్పయితే మీ రే శిక్ష విధించినా స్వీకరిస్తాను" అన్నాను."

"ఆమె, "లేదు: మిమ్మల్ని నేను చాలా కాలంగా ప్రేమిస్తున్నాను. నన్ను మీరు కలుసుకోంటారేమో అని చూశాను. ఇవాళ మీరు రావడం అందుకేననుకున్నాను" అంది. నేను, "మీరు ప్రేమిస్తున్న సంగతి తెలుసు కోలేక పోయాను. ఇదంతా మన మంచికే వచ్చింది" అని జరిగిందంతా ఆమెకు చెప్పాను. ఆమె చాలాసేపు నవ్వి, "భలే వారే, అయితే అబద్ధాలాడడంలో గట్టివా రన్నమాట" అంది. నేను, "అవ్వే అవి పైకి అబద్ధాలకిమల్లే కన్పించినా, పరిహరణాలా, నిజాలన్నమాట. అందుకు నువ్వే సాక్షి" అన్నాను."

కైలాసరావు చేతిలో ఆరిపోయిన సిగరెట్టు ముక్క పారేసి, కొత్త సిగరెట్టు తీశాడు ముట్టించటానికి.

శ్యామలరావు ఆలోచిస్తూ "అయితే ఆత్రేయ్యకీ విషయం తెలియదనుకుంటాను" అన్నాడు. కైలాసరావు సిగరెట్టు ముట్టించి ఒక్కసారి పొగ పీల్చి వదిలిపెడ్తూ, "విశా ఆత్రేయ్య కథలో ఉషాదేవి. ఆవిడ పూర్తి పేరు ఉషాసుందరీదేవి" అన్నాడు.

శ్యామలరావు నవ్వుతూ "అలాగా?" అని మళ్ళీ తన విషయం జ్ఞాపకం వచ్చి, "అయితే ఇంతకీ ప్రస్తుత పరిస్థితుల్లో నన్నేం చెయ్యి మంటావు?" అని అడిగాడు. కైలాసరావు, "ఒరేయ్ నేను ముందరే చెప్పానుకదరా; ఏదైనా అవుతుందేమో అని ఎదురుచూస్తూ కూచోడంకన్నా, అది అప్పుడే జరిగిపోయి నట్లు ప్రవర్తించమని. నువ్వు కమల్ని పెళ్ళి చేసుకుంటే మీ అమ్మ ఆస్తి ఇవ్వదేమోనని కదా భయపడుతున్నావు. ఆ పని అప్పుడే జరిగిపోయిందనుకో - అంటే మీ అమ్మ ఆస్తి నీకు దమ్మిడీ ఇవ్వలేదనుకో - అనుకొని కమల్ని వెంటనే పెళ్ళాడు" అని లేచి "కొద్దుకు పెట్టమంది, ఫోంచేద్దాం పద" అని లోపలి కెళ్ళాడు. ★